
# ఎక్సెప్షన్ ఇన్ నీడ్!

ఉంది.

నా గుండెల మీది బ్యాడ్జ్ మీద నా పేరు లేదు. కేవలం కంపెనీ ఎంబ్లమ్ మాత్రమే

A

## అడల్ట్స్ ఓన్లీ కథ!



ట్రెయిన్ సికింద్రా గాద్ రైల్వే స్టేషన్‌లో ఆగింది. ఫస్ట్ క్లాస్ కంపా ర్ట్‌మెంట్ నన్ను దాటిపో వడం గమ నించి మనసులో క లులుతున్న భావాలను టెంపరరీగా క్లోజ్‌చేసి కదిలాను.

కంపార్ట్‌మెంట్‌ను కిటికీ నుంచి పరి శీలిస్తూ డోర్ వద్దకు వచ ను. లోపలి నుండి ఎవరో వస్తున్నార ఆత్రుతగా చూశాను. సుమారుగా ఏ పైనే వయ సున్నాయన. హుందాగా, జాగా సూట్ కేస్‌తో దిగబోతూంటే నేన మృదువుగా ''ఆర్యూ మిస్టర్ విశ్వతేజ '' అని అడి గాను. అతను చిన్నగా నవ్వి ''సారీ మిస్'' అని దిగి వెళ్లిపోయ డు.

కంపార్ట్‌మెంట్ ఖాళీగా కన స్తోంది. లోపల ఎవరైనా ఉన్నారేమో చూద్దా గా అని ఫుట్ బోర్డ్ పైన కాలుపెట్టాను. అ సమయంలో నా ముందుకు ఒక యువకుడ వచ్చి నిలబడే సరికి నేను కంగారుగా వెనక్కి డుగేసి అతనికి దారి ఇచ్చాను.

అతను చాలా సింపుల్‌గా నీట డ్రెస్ చేసుకు న్నాడు. అప్పుడే దువ్వుకున్న క్రాఫ్ అతనికి మరింత అందాన్నిచ్చింది. అతని చిలిపిక ళ్ళ మెరుపుని, తెల్లని చిన్న కళ్ళద్దాలు దాచలేకపో న్నాయి. ఎర్రని చిన్ని పెదవులు, గడ్డం కింద సన్న ని చీలిక అతని ముఖానికి మరింత అందాన్నిస్తు న్నాయి. షేవింగ్ చేసుకోవడం వల్ల ఫ్రెష్‌గా మెరుస్తు న్న చెంపలు కొత్త కాంతుల్ని వెదజల్లుతున్నాయి. ఇంతలో అతన్ని నిశితంగా పరిశీలించిన నన్ను అతను ఒకసారి చూసి నా గుండెలపైన తన చూపు నిలిపాడు. తర్వాత ''ఎక్స్‌క్యూజ్‌మీ! ఆ యూ మిస్ సుష్మ?'' అని అడిగాడు.

అతని కంఠధ్వని చాలా గా, స్మూత్‌గా

**నారాయణ డి.వి.యస్**

ఉంది.

నేను కళ్ళెగరేసి ఆశ్చ ర్యంగా ''యామై బి ఫోర్ మిస్టర్ విశ్వతేజ?'' అని అడిగాను.

నా ఉద్దేశ్యంలో ఒక పెద్ద కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ అయిన వ్యక్తి వయసు కనీసం నలభై లోపు ఉండదు. ఇది నా అనుభవం!

ఇతను ముప్పై ఏళ్ల లోపు యువకుడు! ఇతను అతిపెద్ద కంపె నీకి ఎం.డీనా? నో... ఆయనకి అసి స్టెంట్ కావచ్చు. బహుశా ఆయ నకి కుదరక ఇత నిని పంపారేమో!

''యూ ఆర్ రైట్! దిసీజ్ విశ్వ తేజ బిఫోర్ వీనస్'' అన్నాడు.

అతని మాటలకు నేను ఆశ్చర్యం నుండి తేరుకుని-

''థ్యాంక్యూ సర్! వెల్‌కం టూ అవర్ బ్యూటిఫుల్ సిటీ'' అన్నాను.

అతను నవ్వుతూ ''ఐ థింక్... మిమ్మ ల్ని మిస్టర్ రాజారావ్ పంపారనుకుంటా ను'' అన్నాడు హుందాగా.

అతనెందుకు

విన్నాక అత్యంత సిగ్గుతో తలవంచుకుని ''సారీ సర్! మీరు మిస్టర్ విశ్వతేజ పి.ఏ అనుకున్నాను'' అన్నాను.

''ఆ ట్రైక్ యువర్ ఫ్రెండ్ కనెస్. మీరలా భావించ వలసింది లేదు. మరి వెళ్దామా?'' అని అడిగాను.

అతనికి చాలాసేపు ... బెట్టిన సంగతి గుర్తొచ్చి ''సూట్ కేస్ ఇవ్వండి'' అని ... వంగి అతని సూట్‌కేస్‌ని అందుకోబోయాను. ఆ ... సమయానికి అతను కూడా వంగి అందుకున్నాడు.

నా తల అతని తలతో ఢీ కొంది. నా కుడిచేతి వేళ్ళు సూట్‌కేస్ హేండిల్‌తో పాటు అతని చేతిలో చిక్కుకున్నాయి.

అతను సారీ చెప్పాడు. తర్వాత చేతిని వదిలాడు.

నాకు పురుషస్పర్శ... ఆ మాటకొస్తే అలాంటి అనుభవం కూడా కొత్తకాదు.

కానీ...విశ్వతేజతో ఈ చిన్న స్పర్శ...అనుభవం నాకెంతో అపురూపంగా అన్పించింది. ఏదో చెప్పలేని, మాట లకందని అనుభూతి కల్గింది.

నా ఫీలింగ్స్ నాలో అణచుకుంటూ ముందుకి నడిచాను.

''మనిద్దరం చెరొక రెండుసార్లు సారీలు చెప్పు కున్నాం'' అన్నాడు విశ్వతేజ కార్లో! నేను అవునన్నట్లుగా తలూపాను.

''నేను చాలాసార్లు హైదరాబాద్ వచ్చాను''

అతనెందుకు అలా చెప్పాడో నాకు వెంటనే అర్థమైంది. అంతకుముందు ఈ అందమైన నగరానికి రమ్మని నేను స్వాగతం చెప్పాను. దానికి అతడు ఇప్పుడు జవాబు చెప్తున్నాడు. అమ్మో గడుసువాడే! మా కారు టాంక్‌బండ్ దాటింది.

''రాజారావు గారు అదృష్టవంతులు''

ఎందుకని అని అడగబోయి విశ్వతేజ వైపు చూశాను. అతను నా మెడపై మీద కదలాడుతున్న ముంగురుల్ని చూస్తున్నాడు.

''నాకు తాతగారు లేరు ... ఉంటే రాజారావు గారే! నా వయసు మనుమరాలుంది ఆయనకి'' అన్నాను విశ్వతేజ మాటల అర్థాన్ని గ్రహించి.

''ఓ సారీ!'' అన్నాడతను.

''మీరు మూడవసారి సారీ చెప్తారు'' అన్నాను చిన్నగా నవ్వుతూ.

అతను గట్టిగా నవ్వాడు. ఆ నవ్వు చాలా అందంగా ఉంది. కారు బంజారా హిల్స్ వైపు దూసుకుపోయింది.

★ ★ ★

విశ్వతేజ స్నానం ముగించి డ్రెసప్ అయ్యేలోగా నేను ఫోన్ చేసి మా మేనేజర్‌తో మాట్లాడి విషయం చెప్పాను.

తర్వాత ఇద్దరం బ్రేక్‌ఫాస్ట్ ముగించాం. తర్వాత చనువుగా నా భుజం మీద చెయ్యి వేసి ''ఓకే మిస్ సుష్మా! లెటజ్ మూవ్'' అన్నాడతను.

నేను మౌనంగా అతని సూట్‌కేస్‌ని అందుకుని ... రూంలాక్ చేశాను. అంతవరకూ అతను ... చూస్తూ వరండాలో నిలబడ్డాడు.

నేను ''యస్సార్'' అన్నాకా నా వెనుక ... వచ్చాడు.

మధ్యాహ్నం ఒకటిన్నరదాకా మా ... మీటింగ్ సాగింది. విశ్వతేజ ప్రక్కనే ఉండి ... అవసరాలన్నీ చూశాను. అలాటి సమయ... అతను నాకేసి చూసి చిన్నగా నవ్వేవాడు.

ఆ నవ్వు నాలో మధురానుభూతుల్ని రే... అతని రూపం, నడక, నవ్వు, మాట, ... కదలిక ఇంకా చెప్పాలంటే అతని స్పర్శ ... వింత అనుభూతుల్ని కల్గిస్తున్నాయి.

ఇలా ఎందుకన్పిస్తోంది...!?

బహుశా...నాలాటి వయసు... ఉన్న ఆడపిల్లలు, విశ్వతేజ ... మగవాడిని భర్తగా కావాలని ఊ... కోవడం సర్వసాధారణం కా... అలాంటి ప్రేరణే నా ఈ అ... లకు కారణం కావచ్చు.

అతనికి లంచ్ ఏర్పాట్లు ద... నేనే చూశాను. అందర్నీ బేరర్స్ ... కుంటే అతనికి నేను దగ్గరుండి ... కొసరి కొసరి తినిపించాను. నిజానికి ఇ... ఆఫీసు పనిలో ఒక భాగమే. లంచ్ పూర్తయ... తిరిగి మీటింగ్ ప్రారంభమైంది. ఏడున్నర... చర్చలు ఘాటుగానే సాగాయి.

మా ఎం.డి రాజారావుగారు విశ్వతేజని ... మమ్ కన్విన్స్ చేయడానికి ప్రయత్నించారు. ... రాత్రి నేను బాగా ఆలోచించి, రేపు నా ... తెలియపరుస్తాను'' అన్నాడు.

మేనేజర్ నన్ను ప్రక్కకి పిలిచి ''మేం చెయ్య... గింది చేశాం. ఇంక నీ చేతుల్లోనే అంతా ... ఈ రాత్రికి అతన్ని కంఫర్ట్ చెయ్యాలి ను...'' అన్నాడు.

విశ్వతేజని హోటల్‌లో దింపేసి నేను ... కిపోయాను. అమ్మ టీవీ చూస్తోంది. ... రామకోటి రాసుకుంటున్నారు. నేను ... రానని చెప్పి స్నానాదులు ముగించుకుని తొ... న్నరకు తిరిగి కారులో హోటల్‌కి వచ్చాను. ... ర్‌ని ప్రొద్దుట రమ్మని చెప్పి పంపేశాను.

''యూ ఆర్ లైక్ ఏన్ ఏంజిల్''

విశ్వతేజ కామెంట్‌కి నవ్వాను. ఇది నన్ను ... అందరూ అనేమాటే. నా అందాన్ని చూసి ... యపడని ఆడదాన్ని నేనింతవరకూ ... లేదు. నా ట్రాన్స్‌పరెంట్ చీరలో నుండి ... స్తున్న వక్షద్వయం మధ్య సన్నని ... అతన్ని రెచ్చగొడుతున్నదని ... చూపులను బట్టి గ్రహించి నా ...

## నిర్మాతగా రవీనా

ఓ వైపు మనీషా కొయిరాలా నిర్మాతగా 'పైసా వసూల్' అనే ఓ చిత్రాన్ని నిర్మిస్తుంటే మరో హీరోయిన్ రవీనా టండన్ కూడా ప్రొడ్యూసర్ అవుతోంది. 'సెహవే' పేరుతో ప్రస్తుతం షూటింగ్‌లో వున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా రవీనాయే నటిస్తుంటే హీరోగా సునీల్‌శెట్టి నటిస్తున్నాడు. అంతేకాదు ఓ ముఖ్య పాత్రలో వినోద్ ఖన్నా కనిపిస్తున్నాడు. అంటే ఓ కేంద్ర మంత్రిని నటింపజేస్తున్న ఘనత రవీనాకే దక్కుతోందన్న మాట.



అతనికి అందించాను.

ఆ తర్వాత అతను నాకు ఊపిరి తీసుకునే అవకాశం ఇవ్వలేదు.

మర్నాడు ఉదయం విశ్వతేజ పేపర్స్ నాచేతికిస్తూ-

''**జీవితం** ఒక ప్రయాణం లాంటిది. ఎన్నో **మజిలీలు**, పరిచయాలు, వీడ్కోళ్ల సమాహారం. **గమ్యం** చేరుకున్నాక తెలుస్తుంది ప్రతీసారీ ఇదొక మజిలీ మాత్రమేనని. మళ్లీ ప్రయాణం సాగించక **తప్పదు**'' అన్నాడు.

నేను నవ్వి ''ఫిలాసఫీనా?'' అన్నాను.

''నో...నీ ద్వారా లక్షలు సంపాదిస్తున్న నీ కంపెనీ పాలసీ''

''లేద్సార్. మా ఎం.డి గార్కి ఇందులో సంబంధం లేదు. నా ఇంటి పరిస్థితులు నన్ను ఇలా ప్రేరేపించాయి. మా మేనేజర్ నాకు కల్పించిన అవకాశం అనుకుంటాను నేను. లేదంటే ఈనాడు నాకు అమ్మానాన్న ఉండేవారు కాదు'' అన్నాను.

విశ్వతేజ సానుభూతిగా నా వైపు చూశాడు. తర్వాత కరచాలనం చేస్తూ 'ఎనీహౌ! థ్యాంక్యూ ఫర్ యువర్ డెడికేటెడ్ సర్వీస్'' అని చిరునవ్వుతో వీడ్కోలు చెప్పాడు.

విశ్వతేజతో అనుభవం నా గుండె గదుల్లో నిక్షిప్తం అయింది.

నేను పదిన్నరకు నేరుగా జూబ్లిహిల్స్‌లోని రాజారావుగారి ఇంటికి వెళ్లాను.

హాలులో రాజారావుగారు తన మనుమరాలు మానసతో మాట్లాడుతున్నాడు. ఆమె గారాలు పోతూంటే ఆయన అనునయిస్తున్నాడు. ఆ దృశ్యం నాకెంతో అపురూపంగా అనిపించింది. తాతగారి ప్రేమని పొందలేకపోయిన బాధ నాకు కలగకుండా ఉండదు కదా!

విశ్వతేజ అన్నట్లుగా నేను శారీరకంగానే కాదు, మానసికంగా కూడా సెన్సిటివ్‌నేమో!

అంతలో వాళ్ల సంభాషణ నా మీదకి మళ్లింది.

''ఎవరు తాతగారూ! ఇంతదాకా ఫోన్ చేశారు? నాన్నగారా?'' అని అడుగుతోంది మానస.

''కాదమ్మా! సుష్మ అని...'' ఎందుకో ఆగాడాయన.

''ఓ సుష్మ అక్కా! తాతగారూ అక్క చాలా అందంగా ఉంటుంది కదా!'' ఆ తర్వాత రాజారావుగారు అన్నమాటలు విన్న నాకు కళ్ళు తిరిగినట్టయింది. కాళ్ల క్రింద నేల కదిలినట్టయింది.

ఎలా లోపలికెళ్లానో, ఎలా ఆయన చేతికి పేపర్లు అందించానో తెలీదు గానీ సరాసరి కార్లో ఇంటికి వచ్చేసి కాగితం తీసుకుని నాలుగు వాక్యాలు రాసేసి సంతకం చేసి డ్రైవర్ చేతికిచ్చి, రాజారావుగారికి ఇవ్వమని చెప్పి పంపేశాను. అది నా రాజీనామా!

అమ్మానాన్నలు చూడకుండా ఆ రోజంతా ఏడుస్తూ గడిపాను. రాజారావు మాటలు నన్నెంతగా బాధపెట్టాయో...నన్ను జాలిగా చూస్తూ గంటలు కొట్టడం మర్చిపోయి ఆగిపోయిన గోడగడియారమే సాక్ష్యం దానికి.

''సుష్మ నీకు అక్క ఏమిటమ్మా? అలా పిలవకు''

నేను తమాయించుకుని విన్నాను ఆయన మాటల్ని. ''మనిషికి అందమే కాదు క్యారెక్టర్ చాలా ముఖ్యం. సుష్మ వట్టి క్యారెక్టర్ లేస్ ఫెలో! బిచ్'' ఈమాటలు రాజారావులాంటి మనిషి, 'నా మనుమరాలెంతో నువ్వూ అంతే!' అన్న పెద్దమనిషి అనగలిగిన, అనదగిన మాటలేనా? నా చెవుల్ని నేను నమ్మలేకపోయాను. తర్వాత కృంగిపోయాను. ఆయనకి నా గురించి, నా ఇంటి గురించి అంతా తెలుసు.

అయినా దారుణంగా ''బిచ్'' అన్నాడు.

విశ్వతేజ సానుభూతిగా ఎందుకు చూశాడో నాకర్థమైంది.

అతను నన్ను అవసరానికి వాడుకున్నా నా [..]త్వాన్ని గుర్తించాడు. నా చదువు, సంస్కారం [..]నించి దానితోపాటు నా అవసరాలు నన్ను మార్చాయని సహృదయంతో అర్థం చేసు[కు]న్నాడు.

'ఆర్టిఫిషియల్ బాడీ' అయిన కంపెనీ 'నేచురల్ హ్యూమన్' అయిన నా బాడీని ఎలా వాడు[కుం]టోందో ఇట్టే గ్రహించి జాలిపడిన వ్యక్తి, తన [కంపె]నీకి రమ్మని జీతం ఎక్కువ ఇస్తానని గతం[లో] అందరి మాదిరిగా నన్ను ప్రలోభపెట్టాడు.

జీవిత సత్యాన్ని విప్పి చెప్పాడు. నా [..]యాన్ని అతను తన ప్రయాణంలో ఒక భాగం [..] చెప్పాడు.

అవును జీవితం ఒక ప్రయాణం లాంటి[ది]. అది నిరంతరమైనది. మనం చేరుతున్న [..] మజిలీ చివరి మజిలీ కానే కాదు. కాని ప్రతీ మ[జిలీ] చేరడానికి ఎన్ని బాధలు! ఎన్ని సమస్యలు.

నా ప్రయాణం ఒక ప్రెస్‌లో కంపోజర్‌గా [..] చేసే తండ్రికి, ఆయనకు అనుకూలమైన భా[ర్య] అయిన తల్లికీ బిడ్డగా పుట్టడంతో ప్రారంభమై[..] ఉన్నంతలో లేదనకుండానే పెంచారు నన్ను. [..] కూడా ఆశల వలయాలలో చిక్కుకోలే[దు]. రంగుల ప్రపంచాలను ఊహించుకోనూ లేదు. [..] చదువు, నా స్కూలు, నా తల్లిదండ్రులు [..] మధురమైన స్వార్థపు ప్రపంచంలోనే చాలామం[ది] మాదిరిగా జీవిస్తూ వచ్చాను.

నా కోసం అమ్మానాన్నలు ఎ[న్నో] చేశారు. అలాటి సమయం[..] .అంటే నేను ఇంటర్ [..] డిగ్రీలో చేరడానికి డబ్బు[..] ఇబ్బంది పడే సమయంలో [..] పేరుతో నన్ను, రక్తసంబం[ధం] పేరుతో అమ్మని వంచించా[డు] కుమార్.

కుమార్ అమ్మకి తమ్ముడు.

మా ఇద్దరికీ పెళ్లి అవుతుం[దని] అనుకున్నాం. అంతా [..] అన్నారు. కానీ నా ప్రయా[ణ] మార్గం వేరే ఉంది కదా!

కట్నం అనే సాకుతో రక్త[సం]బంధం కట్ అయిపోయింది.

నా మనసు గాయపడింది. [..] అందరికీ తెలుసు.

కాని వయసు మోసపోయిం[ది]. ఇది మా ముగ్గురికీ అంటే అమ్మా[నా]న్నలకు నాకు తెలుసు.

కుమార్ ''నన్ను మోసం చేశా[వు]'' అంటే నవ్వాడు.

మా ఇంట్లో భోజనం చేసినంత [..]

## బీట్ ద హీట్!

దేశవ్యాప్తంగా ఎండా కాలం ఎక్కువగా వుంటోంది కదా. మండించే ఎండల్లో ఆర్క్ లైట్ల ఎదురుగా ఫ్లోర్లలోనో సెట్లలో షూటింగంటే ఇక చెప్పనే అక్కర్లేదు. ఎంతో చిరాగ్గా వుంటుంది. ఆర్టిస్టులలో ఫీలింగ్స్ బలవంతాన రప్పించినా రావడం కష్టం. ముంబాయిలోని వేడి వాతావరణానికి భయపడిపోయిన ఊర్మిళ ఈమధ్య తన నిర్మాతలకి తెగేసి చెప్పేసిందిట- 'మీరు షూటింగ్‌లని ఏదయినా చల్లని ప్రదేశాల్లో కయినా మార్చండి, లేదా ఎండలేని సమయాల్లోనైనా పెట్టుకోండి. లేకపోతే నటించడం నా వల్లకాదు' అనేస్తోందిట.



విషయంగా చెప్పాడు. అదే విషయం బంధువులతో... అలా... అలా చాలామందికి చెప్పాడు.

ఫలితం అతనికి పెళ్లయింది.

కాని నాలో పట్టుదల పెరిగి డిగ్రీ పూర్తయింది.

ప్రపంచజ్ఞానం కాస్త తెలిసింది కనుక 'పెళ్లి' మీద ఆశపోయింది. హోటల్‌లో రిసెప్షనిస్ట్ ఉద్యోగం ఇంగ్లీషు, హిందీలను అనర్గళంగా నా నోట పలికించి ఇదిగో ఇక్కడ రాజారావుగారి దగ్గరకు చేర్చింది.

ఇదో మజిలీయే!

అప్పుడు జరిగింది ఓ సంఘటన!

నాకో మంచి ఉద్యోగం కావాలని కోరుకున్న నా తల్లి, తిరుపతి వస్తానని అనుకోవడం, ఆ మొక్కు చెల్లించుకోవడానికి వెళ్లి వస్తూ యాక్సిడెంట్‌కి లోను కావడం జరిగిపోయింది.

తల్లిదండ్రుల కోసం నేను ఏదైనా చెయ్యడానికి సిద్ధపడిన తరుణమది! నా అవసరం లక్షలు. చిన్న ఉద్యోగినైన నాకెలా అవి సాధ్యం? రాజారావుగారితో విషయం చెప్పాను. మేనేజర్ని కలవమన్నారు. ఆయన విషయం నేరుగానే చెప్పాడు. బలవంతం లేదు అన్నాడు.

అప్పటినుండి విశ్వతేజలాంటి వాళ్లని సంతృప్తి పరచి సొమ్ములు సాధించడం నాకు అదనపుబాధ్యతగా కల్పించబడింది.

అలా ఒప్పుకున్న తర్వాత, డబ్బు లేకపోయినా నాన్నగారు దక్కారు. కోమాలో ఉన్న అమ్మ కోలుకుని మళ్లీ మామూలు మనిషైంది. నా బ్యాంకు బాలెన్సు లక్షల్లోకి కూడా చేరుకుంది. నేను మీ అందరిదృష్టిలో ఒళ్లు అమ్ముకునేదానిని కావచ్చు. నేను మాత్రం నా ఉద్యోగధర్మం అనుకున్నాను. రాజారావుగారు అలాగే అనుకున్నారని భావించాను. కానీ- ఆయన నన్ను చాలా ముద్దుగా 'బిచ్' అన్నాడు.

అందులో ఆయన తప్పేముంది?

శీలం అనేది ఆడదానికి మాత్రమే ఉండాలేమో అని నేనూ అనుకున్నాను చాన్నాళ్లు.

డబ్బు అవసరం వచ్చినప్పుడు, దాని కోసం నా అందాన్ని ఎరవేయాల్సి వచ్చిన మొట్టమొదటి సందర్భంలో నాలో నేను పడిన సంఘర్షణ ఫలితంగా వచ్చిన మొదటి ఆలోచన కుమార్ పెళ్లి. ఇద్దరం తప్పుచేశాం. నాలో నేను కుమిలిపోయాను. అతను సంసారసుఖం ప్లస్ కట్నం తెచ్చిన హోదాతో కులుకుతున్నాడు.

ఆనాటి సంఘర్షణే ఈనాడు మళ్లీ నాలో మొదలైంది.

శీలం అంటే ఏమిటి? పతివ్రత అంటే ఎవరు? శీలం ఎవరికి ఉండాలి? మగాళ్ల కవసరం లేదా?

మూడు పెళ్లిళ్లు చేసుకున్న రాజారావు శీలవంతుడా?

నా శరీరంతో ఆడుకున్న ఈ మగవాళ్లందరూ శీలవంతులా?

ప్రేమ పేరుతో అందాన్ని దోచుకుని కట్నం పేరుతో వదిలేసిన కుమార్ శీలవంతుడా?

మరి ఇన్నాళ్ళూ నేను పెళ్లి విషయం ఎందుకు తలపలేదు?

నేను కూడా శీలం లేనిదానిని అనుకోవడం వల్లా?

నా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు పట్ల నాకున్న గౌరవం నన్ను అలా అనుకునేలా చేసాయే కాని ఈ దేశంలో సంస్కృతి పట్ల గౌరవం ఏ స్థితిలో ఉంది?

దొరలమాదిరిగా బ్రతుకుతున్న వీళ్లందరి మధ్యలో నేను దొంగలా ఎందుకు బ్రతకాలి? దొరసాని నెందుకు కాకూడదు?

నా సంఘర్షణ తీవ్రస్థాయికి వెళ్లింది.

ఏరో మంచి మగాడ్ని మోసం చెయ్యడం తప్పుకాదా? నేనలా ఎందుకనుకోవాలి?

గతాన్ని తలచుకుని ఎందుకు సిగ్గుపడాలి?

నేనసలు కోల్పోయిందేమిటి? శారీరక అందాన్ని అందించాను. మానసికంగా ఎవరికీ లొంగలేదే? విశ్వతేజని నేను కోరుకున్నది ఫాసినేషన్ వల్లనే కాని మరేం కాదు. అతనితో అనుభవం నా మనసునుండి చెరిగిపోయింది.

అతను నాకొక మార్గదర్శి మాత్రమే.

ఈ ప్రపంచం డబ్బు, అందం అనేవాటికి విలువిస్తోంది. అవి నా వద్ద ఉన్నాయి. వాటివల్ల ఈ విశాల ప్రపంచంలో నాకొక 'భర్త' తప్పక దొరుకుతాడు. నేను ఎవ్వరికీ సమాధానం చెప్పనక్కర్లేదు. ఆ భర్తకి నేను అన్నీ కావాలి. నా విశాలమైన మనో ప్రపంచంలో అతనిని ప్రతిష్ఠచేసి అతనిలో నేను చేరిపోవాలి. అలా అయితే నేను నా అంతరాత్మకి కూడా సమాధానం చెప్పుకోగలను.

ఇలా చాలా ఆలోచించాకా, చాలాసేపు ఆలోచించాకా నేనొక నిర్ణయానికొచ్చేశాను.

ఇన్నాళ్ళు నేను మా కంపెనీకి కోట్ల కాంట్రాక్టులు తెప్పించిపెట్టే ఇన్వీజిబుల్ అసెట్‌ని. అది డిప్రిషియేట్ కావడం వలన ఏదో ఒకరోజు స్క్రాప్‌గా మిగిలిపోక తప్పదు. యంత్రంలా బ్రతికిన నేను మనిషిని కావాలి.

'ప్రయాణం' నిరంతరమైనది 'జీవితం'లా!

నేను మరొకగమ్యాన్ని మరో మజిలీగా చేసుకోబోతున్నాను.

ఈ ప్రపంచంలో బలం ఉన్నవాడు బలహీనుల్ని ఏదో రకంగా లొంగదీసుకుంటూనే ఉన్నాడు. ఒక్కొక్కప్పుడు మన 'అవసరాలే ఇతరులకి బలం అవుతాయి. కనుక ఇతరుల అవసరాల్ని చూసిన నేను నా అవసరం చూసుకోవాలి కదా! మా మేనేజర్ అనేవాడు 'ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఏ ఫ్రెండ్ ఇన్ డీడ్' అని. నిజమే! ప్రతీ మగవాడికి ఒక ఆడది కావాలి. గత నాలుగేళ్ళ నా జీవితం అదే! కాని ఇప్పుడు నేను భార్య అయితే...'ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్...'కి వేరే అర్థం చెప్పాలి, చెప్పగలను కూడా!

★ ★ ★

ట్రెయిన్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి బయల్దేరుతోంది. అమ్మ, నాన్నల మధ్య కూర్చున్న నేను జంటనగరాలకి వీడ్కోలు చెప్పాను అక్కడి జ్ఞాపకాలను మసి చేసేసి.

☆



## శ్రీదేవికిష్టమైన బిర్యానీ

ఈమధ్య కొత్తగా శ్రీదేవి- టాబూలు ఒకే కాంప్లెక్స్‌లోని ఫ్లాట్స్‌లో వుంటున్నారట. అడపాదడపా ఎదురుపడి కబుర్లు చెప్పుకోవడమే కాదు, తమ తమ ఇళ్లలో చేసుకునే వంటకాల్ని కూడా ఇచ్చిపుచ్చుకుంటున్నారు. ముఖ్యంగా శ్రీదేవికి టాబూ వాళ్లింట్లో చేసే బిర్యానీ అంటే భలే ఇష్టంట. అందుకనే అడిగి మరీ టాబూ వాళ్లమ్మ చేత 'హైదరాబాదీ బిర్యానీ'ని చేయించుకు తింటుందిట. టాబూని బాలీవుడ్‌కి పరిచయం చేసింది శ్రీదేవి వాళ్ల ఆయన బోనీకపూరే కదా!